దేశ జీడీపీ 6.5 శాతమే!

వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనాల్లో ఎస్‌అండ్‌పీ కోత

న్యూఢిల్లీ, మార్చి 25: వచ్చే నెలతో మొదలయ్యే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్‌అండ్‌పీ కోతలు పెట్టింది. రాబోయే ఆర్థిక సంవత్సరం భారత ఆర్థిక వృద్ధి 6.5 శాతానికే పరిమితం కాగలదని మంగళవారం పేర్కొన్నది. కాగా, ఆసియా-పసిఫిక్ (ఏపీఏసీ) రీజియన్‌లోని దేశాలు అమెరికా టారిఫ్‌లు, గ్లోబలైజేషన్ మార్పులకు ప్రభావితం కాగలవన్న అంచనాల మీదనే ఈ జీడీపీ కోతలకు ఎస్‌అండ్‌పీ వచ్చింది. ఇంతకుముందు ఈ అంచనా 6.7 శాతంగా ఉండటం గమనార్హం. ఇదిలావుంటే ఏపీఏసీ దేశాల్లో వడ్డీరేట్ల కోతలు ఇకముందూ కొనసాగుతాయని అభిప్రాయపడింది. ఇందులో భాగంగానే ఆర్బీఐ రాబోయే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును మరో 75-100 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చన్నది.

ఎస్‌జీబీలు అట్టర్ ఫ్లాప్!

కేంద్ర ప్రభుత్వ అవగాహనా లోపం ఫలితం
ఖజానాపై రూ.1.12 లక్షల కోట్ల భారం
బంగారం ధర అంచనాలో వైఫల్యం
రిస్క్‌లో రిజర్వ్ బ్యాంక్ హామీ



దేశంలోకి పెరుగుతున్న బంగారం దిగుమతులకు కళ్లెం వేయడానికి, భౌతికంగా పసిడి కొనుగోళ్లకు చెక్‌పెట్టి.. పెట్టుబడులకు ఊతమివ్వడానికి మోదీ సర్కారు గొప్పగా తెచ్చిన పథకం సావరిన్ గోల్డ్ బాండ్లు భారీ వైఫల్యమేనా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి.

> *కేంద్ర ప్రభుత్వం మెడకు గుదిబండలాగే తయారైయ్యాయి మరి. ఎస్‌జీబీలతో ఏకంగా ఖజానాపై రూ.1.12 లక్షల కోట్ల భారం పడుతున్నదిప్పుడు.*

బంగారం ధరలపై తప్పుడు అంచనాలు, అవగాహనా లోపం వల్ల కేంద్రంతోపాటు రిజర్వ్ బ్యాంక్ కూడా రిస్క్‌లో పడుతుండటం ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 25: సంప్రదాయ నగల కొనుగోళ్లకు ప్రత్యామ్నాయంగా చూపుతూ సాధారణ మదుపరుల దగ్గర్నుంచి బడా ఇన్వెస్టర్లదాకా అందర్నీ ఆకట్టుకోవాలని సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)పై మోదీ సర్కారు చేసిన ప్రచారం అంతా రివర్సైంది. దేశ, విదేశీ మార్కెట్లలో పరుగులు పెడుతున్న బంగారం ధరలతో ఎస్‌జీబీల్లో పెట్టుబడులపై రాబడులు అమాంతం పెరిగిపోయాయి. గడవు తీరిన బాండ్లకు చెల్లిస్తూపోతే ఇప్పుడున్న ధరల ప్రకారం ఖజానాపై ఏకంగా రూ.1.12 లక్షల కోట్ల భారం పడుతుండటం గమనార్హం. అసలే స్టాక్ మార్కెట్ నష్టాలు, విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒడుదొడుకుల సమస్యలతో తలలు పట్టుకుంటున్న కేంద్రానికి.. ఎస్‌జీబీల చెల్లింపులు తలకు మించిన భారంగానే పరిణమిస్తున్నదిప్పుడు. మరోవైపు ఈ దెబ్బకు సర్కారీ అప్పులు ఇంకా పెరగవచ్చన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి.

ఇదీ సంగతి..

బంగారం ధరలు రికార్డు స్థాయిల్లో కదలాడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా గత వారం 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు రూ.91,950ని తాకింది. దేశీయ మార్కెట్‌లో ఇదే ఆల్‌టైమ్ హై. దీని ప్రకారం చూస్తే 2017లో ఎస్‌జీబీలను కొన్న ఇన్వెస్టర్లకు లాభాల పంట పండినట్టే. ఈ ఏడాది అప్పుడు కొన్న బాండ్లే మెచ్యూరిటీకి వస్తున్నాయి. నాడు తులం రూ.29,667.50గా ఉన్నది. ఇంచుమించుగా ఈ ధరల సగటుపైనే అప్పటి ఇన్వెస్టర్లు గోల్డ్ బాండ్లను కొన్నారు. అయితే ఇప్పుడు తులం రూ.90,450గా ఉన్నది. అంటే మూడు రెట్లకుపైగా ధరలు పెరిగాయి. దీంతో అప్పుడు రూ.2,966 పెట్టి గ్రాము కొన్నవారికి కేంద్రం ఇప్పుడు రూ.9,045 ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే సదరు రూ.2,966పై వార్షిక వడ్డీ 2.50 శాతం చొప్పున అదనంగా చెల్లించాలి. ఈ లెక్కన ప్రతీ గ్రాముకు మొత్తంగా దాదాపు రూ.9,700 చెల్లించాలి. 2018, 2019లో ఎస్‌జీబీలను కొన్నవారికీ ఇంచుమించుగా ఇదే లాభం రానున్నది. ఆ రెండేండ్లూ గ్రాము ధర రూ.3,000-3,500 మధ్యే ఉన్నది. దీంతో ఇప్పుడున్న గరిష్ఠ ధరలకే లాభాలను ఒడిసి పట్టుకోవాలని ఇన్వెస్టర్లు భావిస్తే.. 2017 నుంచి 2019 వరకు కొన్నవారంతా బాండ్లను ప్రభుత్వానికి సమర్పించి నగదు చేసుకోవచ్చు. అదే జరిగితే ఖజానాపై ఒక్కసారిగా వేల కోట్ల రూపాయల భారం తథ్యం. మార్కెట్ ట్రెండ్‌ను చూస్తే ఇప్పట్లో ఈ ధరలు తగ్గేలా లేవు. ఇంకా పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. పైగా ఈ ఏడాది ఆఖరుకల్లా తులం లక్ష రూపాయలకు చేరుతుందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఎస్‌జీబీలను కొన్నవారికి కాసుల వర్షం ఖాయమే.

ఆర్బీఐ లెక్కల్లో...: గోల్డ్ బాండ్లలో ఎంతమంది పెట్టుబడులు పెట్టారు? అన్న వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టంగా విడుదల చేయలేదు. అయితే 2024 వార్షిక నివేదిక ప్రకారం ఈ పథకం ద్వారా రూ.72,274 కోట్లను కేంద్రం సమీకరించినట్టు తెలుస్తున్నది. ఇది 146.96 టన్నుల బంగారానికి సమానం. చివరిసారిగా గత ఏడాది ఫిబ్రవరిలో ఆర్బీఐ ఎస్‌జీబీలను అమ్మింది. ఇప్పటిదాకా మొత్తం 67 విడుతల్లో గోల్డ్ బాండ్లను జారీ చేసింది. కానీ ఇందులో 6 మాత్రమే ఇన్వెస్టర్లు సొమ్ము చేసుకున్నారు. ఈ క్రమంలో ఆ మిగతా 61 విడుతల్లో అమ్మిన బాండ్లు 132 టన్నుల గోల్డ్‌కు సమానమవుతున్నది. దీని విలువ మార్కెట్‌లో ఇప్పుడు బంగారం ధరలతో చూస్తే రూ.1.12 లక్షల కోట్లుగా తేలుతున్నది. ఇప్పటికే వీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన కేంద్రం.. ఈ చెల్లింపులు చేయాలంటే నెత్తి మీదున్న రుణ భారం ఇంకా పెరగక తప్పదు. మరోవైపు ఏమాత్రం తేడా వచ్చినా ఆర్బీఐ కూడా నమ్మకం పోగొట్టుకుంటుందన్న అభిప్రాయాలు నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

- **సావరిన్ గోల్డ్ బాండ్లు ప్రభుత్వ సెక్యూరిటీలు. 2015లో మొదలయ్యాయి. గ్రాముల్లో లెక్కిస్తారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ ఎస్‌జీబీలను జారీ చేస్తుంది. ఆసక్తిగల మదుపరులు నగదుతోనే కొనాల్సి ఉంటుంది. మెచ్యూరిటీ తీరిన తర్వాత నగదు రూపంలోనే తిరిగి చెల్లిస్తారు.**
- **వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు, ట్రస్టులు, యూనివర్సిటీలు, స్వచ్ఛంధ సంస్థలు ఎస్‌జీబీలను కొనవచ్చు. బ్యాంకులు, ఎంపికచేసిన పోస్టాఫీసులు, ఏజెంట్ల దగ్గర దరఖాస్తు ఫారాలు లభిస్తాయి.**
- **కనీస పెట్టుబడి ఒక గ్రాము. గరిష్ఠంగా 20 కిలోలు. పెట్టిన పెట్టుబడులపై వార్షిక ఫిక్స్‌డ్ వడ్డీ రేటు 2.50 శాతం. బాండ్ల కాలపరిమితి 8 ఏండ్లు. లాకిన్ పీరియడ్ 5 ఏండ్లు. ఎక్స్ఛేంజీలపై ఈ బాండ్లు ట్రేడ్ అవుతూ ఉంటాయి. అర్హతగల ఇతర మదుపరులకూ వీటిని బదిలీ చేసుకోవచ్చు.**
- **బాండ్లు జారీ చేయడానికి ముందు 3 రోజుల పాటు భారతీయ బులియన్, జ్యుయెల్లర్స్ అసోసియేషన్ ప్రకటించే 24 క్యారెట్ బంగారం రేట్ల సగటు ఆధారంగా ఎస్‌జీబీ ధరల్ని ఆర్బీఐ నిర్ణయిస్తుంది. వీటి ప్రకారమే కొనాల్సి ఉంటుంది. గడువు తీరిన బాండ్లకు చెల్లింపులూ ఈ రేట్ల సగటు ఆధారంగానే ఉంటాయి.**
- **బాండ్లపై ఆర్జించే వడ్డీ సొమ్ముకు ఆదాయ పన్ను చట్టం ప్రకారం పన్నులు వర్తిస్తాయి. అయితే టీడీఎస్, క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ ఉండవు. ఒకవేళ మదుపరి చనిపోతే వారి నామినీలు చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా రాబడులను క్లెయిం చేసుకోవచ్చు.**

ఇదీ ఎస్‌జీబీల కథాకమామీషు..

బంగారంతో భారతీయులకున్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది. సంపదగానేగాక గౌరవం, హోదాగానూ భావిస్తారు. ఈ క్రమంలోనే దేశీయ మార్కెట్‌లో గోల్డ్‌కు అంత డిమాండ్. దీనికి తగ్గట్టుగానే ఏటా దేశంలోకి 650-1,000 టన్నులు దిగుమతి అవుతున్నది. అయితే ఇందుకు డాలర్ల రూపంలో చెల్లించాల్సి వస్తున్నది. ఇది దేశంలో విదేశీ మారకపు నిల్వలను పడిపోయేలా చేస్తున్నది. 2015లో 34.32 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు.. 2024లో 45.54 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2019లో పసిడి దిగుమతులపై సుంకాన్ని 10 శాతం నుంచి 12.88 శాతానికి పెంచారు. 2022లో 15 శాతానికి తీసుకెళ్లారు. అయితే దిగుమతులు తగ్గినా స్మగ్లింగ్ పెరిగిపోయింది. వీటన్నింటి నేపథ్యంలోనే గత పదేండ్లుగా గోల్డ్ బాండ్లను కేంద్రం ప్రోత్సహిస్తూ వస్తున్నది. భౌతిక బంగారాన్ని కొనే బదులు.. బాండ్లను కొనండంటూ ప్రచారం చేసింది. దీంతో ఇన్వెస్టర్లు అంత కంతకూ ఆసక్తి చూపుతూ వచ్చారు. కానీ పెరుగుతున్న ధరలు.. ఈ బాండ్లను ప్రభుత్వానికి భారంగానే తయారుచేశాయి. నిజానికి ధరలు ఇంతలా పెరుగుతాయని ఊహించని కేంద్రం.. వీటిపై కేవలం 2.5 శాతం వడ్డీనే కాబట్టి రేట్లు ఎంత పెరిగినా లాభమేనని ఊహించింది. కానీ సీన్ రివర్సైంది.

రూపాయి 11 పైసలు డౌన్

ముంబై, మార్చి 25: వరుగా ఏడు రోజులుగా పెరుగుతూ వచ్చిన రూపాయి మళ్లీ తిరోగమనబాట పట్టింది. ఫారెక్స్ మార్కెట్లో అనూహ్యంగా డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా మంగళవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 11 పైసలు పతనం చెంది 85.72 వద్దకు పడిపోయింది. దిగుమతిదారులు డాలర్‌ను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపడం, ఇతర కరెన్సీలు బలోపేతం కావడం కూడా రూపాయి పతనానికి కారణమని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. 85.59 వద్ద ప్రారంభమైన రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 85.58 గరిష్ఠ స్థాయిని తాకింది.

కార్వీ స్టాక్ బ్రోకింగ్

రిజిస్ట్రేషన్ల రద్దు

న్యూఢిల్లీ, మార్చి 25: కార్వీ స్టాక్ బ్రోకింగ్‌కు స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి షాకిచ్చింది. కంపెనీకి సంబంధించిన రెండు సంస్థలైన కార్వీ క్యాపిటల్ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్, కేసీఏపీ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ల రిజిస్ట్రేషన్లను రద్దుచేసింది సెబీ. మార్కెట్ చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందుకుగాను సెబీ ఈ నిర్ణయం తీసుకున్నది. కార్వీ క్యాపిటల్ లిమిటెడ్ ప్రమోట్ చేసినవే కార్వీ క్యాపిటల్ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్, కేసీఏపీ ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్(ఏఐఎఫ్). సెబీ నిబంధనల ప్రకారం కేఏస్‌బీఎల్ వచ్చే ఆరు నెలల వరకు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకూడదని హెచ్చరించింది.

పసిడి నగదీకరణ స్కీం బంద్

న్యూఢిల్లీ, మార్చి 25: బంగారం నగదీకరణ పథకాన్ని (జీఎంఎస్) కేంద్ర ప్రభుత్వం ఆపేస్తున్నట్టు మంగళవారం ప్రకటించింది. బుధవారం నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో గోల్డ్ రేట్లు రికార్డు స్థాయిలో పలుకుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. కాగా, సెప్టెంబర్ 15, 2015న ఈ స్కీంను మోదీ సర్కారు పరిచయం చేసిన విషయం తెలిసిందే. గృహస్తుల వద్ద, సంస్థాగతంగా నిరుపయోగంగా నిల్వ ఉన్న బంగారాన్ని వినియోగంలోకి తీసుకురావడమే దీని లక్ష్యం. ఈ క్రమంలోనే గత ఏడాది నవంబర్‌దాకా 31,164 కిలోల పుత్తడిని కేంద్రం సేకరించింది. ఇక ఈ పథకంలో షార్ట్ టర్మ్ బ్యాంక్ డిపాజిట్ (1-3 ఏండ్లు), మీడియం టర్మ్ ప్రభుత్వ డిపాజిట్ (5-7 ఏండ్లు), లాంగ్ టర్మ్ ప్రభుత్వ డిపాజిట్ (12-15 ఏండ్లు) అనే మూడు రకాల స్కీములుంటాయి. వీటిలో ఇకపై మీడియం, లాంగ్ టర్మ్ ప్రభుత్వ డిపాజిట్లు నిలిచిపోతాయి. అయినప్పటికీ వీటి రిడెంప్షన్ కొనసాగుతుంది. మరోవైపు షార్ట్ టర్మ్ బ్యాంక్ డిపాజిట్‌ను బ్యాంకులు కొనసాగించే వీలున్నది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
ఇ-టెండరు ప్రకటన నం.10-2025
తేదీ: 25-03-2025
PUB/0307

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 1 టెండర్ నం. Engg-GTL-Coord-1802 పని వివరణ: గుంతకల్ డివిజన్: గుంతకల్ స్టేషన్-గుంతకల్ స్టేషన్ వద్ద కోచ్ వాటరింగ్ ఏర్పాట్లు మరియు క్విక్ వాటరింగ్ సదుపాయాల యొక్క పెంపుదల. ప్రకటిత విలువ: రూ. 8,54,25,297.63, బయానా: రూ. 5,77,100.00

క్ర.సం. 2 టెండర్ నం. Engg-GTL-నార్త్-1803. పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I: కృష్ణ-స్టేషన్‌లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్స్ 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఆర్‌సిసి ట్యాంక్ యొక్క ఏర్పాటు. SW-II: నల్వాల్-50,000 లీటర్ల GRP ట్యాంక్ మరియు SW-III: రాయచూర్-స్టేషన్‌లో 2.25 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఆర్‌సిసి ట్యాంక్ మరియు ADEN/RC సబ్ డివిజన్ పరిధిలో GLR దగ్గర 50,000 లీటర్ల సామర్థ్యం గల GRP ట్యాంక్. ప్రకటిత విలువ: రూ. 4,19,05,798.74 బయానా: రూ. 3,59,500.00.

క్ర.సం. 3 టెండర్ నం. Engg-GTL-వెస్ట్-1804. పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I:తిరుపతి-TPTYయార్డ్‌లోపాడైపాయిన వాటర్ పైప్‌లైన్‌కు మరమ్మతులు మరియు SW-II: తిరుపతి-TPTY యార్డ్‌లో CH: 90/24 నుండి 92/10 వద్ద యార్డ్ డ్రెయిన్‌కు మర మ్మతులు. ప్రకటిత విలువ: రూ. 83,77,928.69 బయానా: రూ. 1,67,600.00.

క్ర.సం. 4 టెండర్ నం. Engg-GTL-బ్రిడ్జెస్-1805. పని వివరణ: గుంతకల్ డివిజన్: GTL డివిజన్‌లో BRI/సౌత్ & BRI/రేణిగుంట అధికార పరిధిలో బేరింగులు తనిఖీ చేయుటకు ROBలు మరియు PSC గర్డర్స్‌పై క్రెడిల్ అరేంజ్‌మెంట్ యొక్క ఏర్పాటు. ప్రకటిత విలువ: రూ. 4,55,31,345.70 బయానా: రూ. 3,77,700.00.

క్ర.సం. 5 టెండర్ నం. Engg-GTL-బ్రిడ్జెస్-1806. పని వివరణ: గుంతకల్ డివిజన్: GTL డివిజన్‌లో BRI/నార్త్ & BRI/సెంట్రల్ అధికార పరిధిలో బేరింగులు తనిఖీ చేయుటకు ROBలు మరియు PSC గర్డర్స్‌పై క్రెడిల్ అరేంజ్‌మెంట్ యొక్క ఏర్పాటు. ప్రకటిత విలువ: రూ. 3,06,13,534.61 బయానా: రూ. 3,03,100.00.

క్ర.సం. 6 టెండర్ నం. Engg-GTL-నార్త్-1807. పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I గుంతకల్ డివిజన్: DEN/నార్త్ అధికార పరిధి GY-WD, KLU-GTL & BAY-GTL సెక్షన్ (అప్ & డౌన్): ADEN/నార్త్ సబ్-డివిజన్స్ యొక్కSSE/ పి.వే/BG/GTL, సెంట్రల్/GTL, BAY సెక్షన్లలో స్టేషన్ యార్డ్ లైన్స్ సహా భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల ప్రతిపాదన. SW-II: GTL-WADI (అప్):1.000 కి.మీ. పొడవు కొరకు PSC 6 స్లీపర్ పై కొత్త 60Kg/R260 రైల్‌తో exg.60Kg /90UTS రైల్ యొక్క రైలు పునరుద్ధరణ (ప్రాథమిక) ద్వారా TRR (P) (అప్ 456 నుండి 457 కి.మీ.) ప్రకటిత విలువ: రూ. 3,01,63,568.40, బయానా: రూ. 3,00,800.00.

క్ర.సం.07, టెండర్ నెం.Engg-GTL-NORTH-1808, పని వివరణ: గుంతకల్ డివిజన్- SW-I: గుంతకల్ డివిజన్:DEN/North అధికార పరిధి: GY-WD సెక్షన్(UP/DN):ADEN/AD సబ్‌డివిజన్స్‌లో SSE/P/WAY/AD, MALM సెక్షన్స్‌లో స్టేషన్ యార్డ్ లైన్స్‌తో సహా, ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ నిర్వహణ పనులు. SW-II: GTL-WADI (UP): 1.64 కి.మీ. మొత్తం (UP 477.360 నుండి 479.000 కి.మీ వరకు) కొరకు PSC6 స్లీపర్‌పై కొత్త 60Kg/R260 రైల్‌తో ప్రస్తుతమున్న 60Kg/90UTS రైల్ TRR(P) త్రూ రైల్ రెనివల్ (ప్రైమరీ).SW-III: GTL-WADI (UP): 1.50 కి.మీ. మొత్తం (UP 479.000 నుండి 480.500 కి.మీ వరకు) కొరకు PSC6 స్లీపర్‌పై కొత్త 60Kg/R260 రైల్‌తో ప్రస్తుతమున్న 60Kg/90UTS రైల్TRR(P) త్రూ రైల్ రెనివల్ (ప్రైమరీ). SW-IV: GTL-WADI (UP): 0.77 కి.మీ. మొత్తం (UP 480.500 నుండి 481.270 కి.మీ వరకు) కొరకు PSC6 స్లీపర్‌పై కొత్త 60Kg/R260 రైల్‌తో ప్రస్తుతమున్న 60Kg/90UTS రైల్ TRR(P) త్రూ రైల్ రెనివల్ (ప్రైమరీ). SW-V: GTL-WADI (UP): 0.145 కి.మీ. మొత్తం (UP 538.260 నుండి 538.405 కి.మీ వరకు) కొరకు PSC6 స్లీపర్‌పై కొత్త 60Kg/R260 రైల్‌తో ప్రస్తుతమున్న 60Kg/90UTS రైల్ TRR(P) త్రూ రైల్ రెనివల్ (ప్రైమరీ). ప్రకటిత విలువ: రూ.3,69,13,179.75, బయానా: రూ.3,34,600.00.

క్ర.సం.08, టెండర్ నెం.Engg-GTL-NORTH-1809, పని వివరణ: గుంతకల్ డివిజన్- DEN/ North అధికార పరిధి: ADEN/RC సబ్ డివిజన్స్ లో SSE/P.WAY/RC&YG సెక్షన్స్‌లో స్టేషన్ యార్డ్ లైన్స్‌తో సహా, ప్రతిపాదిత భద్రతా సంబంధ ట్రాక్ నిర్వహణ పనులు. ప్రకటిత విలువ: రూ.3,29,35,535.78, బయానా: రూ.3,14,700.00.

ముగింపు తేది మరియు సమయం: 22-04-2025న 15.00 గం.

ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును

డివిజినల్ రైల్వే మేనేజర్, పనులు, గుంతకల్
A0383

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
No. Y/C. 256/Comml. Pub/NFR/2024-25.
తేదీ: 25/03/2025
PUB/0308

దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్‌లో ''అవుట్ ఆఫ్ హోమ్, RDN మరియు సకలవిధ స్టాటిక్ సర్వీస్ కేటగిరి'' ద్వారా కమర్షియల్ పబ్లిసిటీ కాంట్రాక్ట్స్ ఇచ్చుట.
ఇ-వేలం షెడ్యూల్ దిగువ ఇవ్వబడినది:

క్ర.సం.: 1, కేటగిరి: ADVT-HYB-MDAK-OH-119-25-1 (అవుట్ ఆఫ్ హోమ్ ప్రకటన), కేటలాగ్ నెం: HYB-ADVT-036, వివరాలు: మెదక్, గజ్వేల్ & సిద్దిపేట వద్ద అవుట్ ఆఫ్ హోమ్ కేటగిరి క్రింద ప్రకటన హక్కులు, వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 11:00, వేలం ముగింపు సమయం: 11:30.

క్ర.సం.: 2, కేటగిరి: ADVT-HYB-MBNR-OH-121-25-1 (అవుట్ ఆఫ్ హోమ్ ప్రకటన), కేటలాగ్ నెం: HYB-ADVT-036, వివరాలు: మహబూబ్‌నగర్ వద్ద అవుట్ ఆఫ్ హోమ్ కేటగిరి క్రింద ప్రకటన హక్కులు, వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 11:10, వేలం ముగింపు సమయం: 11:40.

క్ర.సం.: 3, కేటగిరి: ADVT-HYB-MDAK-OSN-118-25-1, స్టేషన్ పరిసరాలలో ప్రకటన (నాన్-డిజిటల్), కేటలాగ్ నెం: HYB-ADVT-036, వివరాలు: మెదక్, గజ్వేల్ & సిద్దిపేట రైల్వేస్టేషన్ల వద్ద RDN కేటగిరి క్రింద ప్రకటన హక్కులు, వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 11:20, వేలం ముగింపు సమయం: 11:50.

క్ర.సం.: 4, కేటగిరి: ADVT-HYB-GWD-OSN-113-25-1, స్టేషన్ పరిసరాలలో ప్రకటన (నాన్-డిజిటల్), కేటలాగ్ నెం: HYB- ADVT-036, వివరాలు: కర్నూలు సిటీ, వెల్దుర్తి, శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ, శ్రీరాంనగర్ మరియు గద్వాల్ రైల్వేస్టేషన్ల వద్ద RDN కేటగిరి క్రింద ప్రకటన హక్కులు, వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 11:30, వేలం ముగింపు సమయం: 12:00.

క్ర.సం.: 5, కేటగిరి: MSS-HYB-SFX-GZ-71-24-1 (సకలవిధ-స్టాటిక్ సర్వీసులు-గేమింగ్ జోన్), కేటలాగ్ నెం: HYB-ADVT-036, వివరాలు: హైదరాబాద్ డివిజన్ పైన సఫిల్‌గూడ రైల్వేస్టేషన్ వద్ద గేమింగ్ జోన్ ఏర్పాటు (బాక్స్ క్రికెట్ కమ్ స్క్వాష్ బార్), వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 11:40, వేలం ముగింపు సమయం: 12:10.

క్ర.సం.: 6, కేటగిరి: MSS-HYB-ALW-GZ-81-25-1 (సకలవిధ-స్టాటిక్ సర్వీసులు-గేమింగ్ జోన్), కేటలాగ్ నెం: HYB-ADVT-036, వివరాలు: హైదరాబాద్ డివిజన్ యొక్క అల్వాల్ రైల్వేస్టేషన్ వద్ద గేమింగ్ జోన్, వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 11:50, వేలం ముగింపు సమయం: 12:20.

క్ర.సం.: 7, కేటగిరి: MSS-HYB-KCG-PS-52-24-1 (సకలవిధ-స్టాటిక్ సర్వీసులు-పార్సిల్ స్కానర్), కేటలాగ్ నెం: HYB-ADVT-036, వివరాలు: కాచిగూడ రైల్వేస్టేషన్ యొక్క కేటాయించబడిన ప్రదేశాల వద్ద పార్సిల్ స్కానర్స్ స్థాపన, ఆపరేషన్ మరియు నిర్వహణ, వేలం తేది: 09-04-2025, వేలం ప్రారంభ సమయం: 12:00, వేలం ముగింపు సమయం: 12:30.

క్ర.సం.: 8, కేటగిరి: PnU-HYB-BSX-Toi-21-25-1 (పే అండ్ యూజ్ టాయిలెట్స్), కేటలాగ్ నెం: HYB-PnU-005, వివరాలు: బాసర వద్ద పే అండ్ యూజ్ టాయిలెట్స్ (జనరల్ వెయిటింగ్ హాల్), వేలం తేది: 05-04-2025, వేలం ప్రారంభ సమయం: 12:00, వేలం ముగింపు సమయం: 12:30.

క్ర.సం.: 9, కేటగిరి: PnU-HYB-NZB-Toi-20-25-1 (పే అండ్ యూజ్ టాయిలెట్స్), కేటలాగ్ నెం: HYB-PnU-005, వివరాలు: నిజామాబాద్ వద్ద పే అండ్ యూజ్ టాయిలెట్స్ (జనరల్ వెయిటింగ్ హాల్), వేలం తేది: 05-04-2025, వేలం ప్రారంభ సమయం: 12:10, వేలం ముగింపు సమయం: 12:40.

క్ర.సం.: 10, కేటగిరి: PnU-HYB-MBNR-Toi-18-24-1 (పే అండ్ యూజ్ టాయిలెట్స్), కేటలాగ్ నెం: HYB-PnU-005, వివరాలు: మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద పే అండ్ యూజ్ టాయిలెట్స్, వేలం తేది: 05-04-2025, వేలం ప్రారంభ సమయం: 12:20, వేలం ముగింపు సమయం: 12:50.

A0391 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్.

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో...
ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర -కర్నన్‌ఘాట్ | శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinepolis సుధ - శాలిబండ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | Cinepolis టివిఎఆర్ ఎ/సి - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX బంజారా హిల్స్ | ఏషియన్‌రాఖిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట | INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR పివిఆర్ - మూసారంబాగ